# ధరణిపై అక్కసు

- పటేల్, పట్వారీ వ్యవస్థకు కాంగ్రెస్ బీజం
- అదే జరిగితే మళ్లీ లంచాల రాజ్యమే..
- రైతుల నోట్లో మట్టికొట్టేందుకు స్కెచ్
- భూములు లాక్కోవాలని కుట్ర
- కాంగ్రెస్ నేతలపై రైతన్న కన్నెర్ర



## ధరణితోనే మా భూములకు భద్రత



స్వతహాగా రైతు బిడ్డ అయిన తెలంగాణ సీఎం కెసీఆర్ ముందుచూపుతో రాష్ట్రంలోని రైతుల భూములకు సంబంధించిన భూరికార్డు లు భద్రంతో పాటు ప్రామాణికంగా ఉండాలనే ఉద్దేశంతో ధరణిని తీసుకువచ్చారు. దాంతోనే మా భూములకు భద్రత ఏర్పడింది. కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలో ఉన్న రోజుల్లో రెవెన్యు శాఖలో తాసీల్దార్ మొదలుకొని కింది స్థాయిలోని వీఆర్వోల వరకు అందరూ లంచాలకు మరిగి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవారు. కొందరి రైతుల భూముల ను అన్నదమ్ముండ్లు, పాలివాళ్లకు, పె త్తందారుల పేర్ల మీద చేసి కొట్లాటలు పెట్టేవారు. దీంతో చాలా వరకు కేసులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరేగే పరిస్థితి ఉండేది. వీటి వల్ల రైతులు అప్పులు చేసుకొని ఆఖరికి భూములు కూడా అమ్ముకొనే పరిస్థితి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వ తెచ్చిన ధరణి యాప్‌తో ఆ బాధలు చాలా వరకు తగ్గిపోయాయి.

**- బోడ నారాయణ, రైతు, సింగారం, అచ్చంపేట మండల**

## కౌలు చట్టంతో పట్టాదారులకు ఉరే..



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకువచ్చింది. ప్రభుత్వం ఇస్తున్న 24గంటల కరెంట్, రైతుబంధు పథకంతో అన్నదాతలు ఎంతో సంతోషంగా ఉన్నారు. ప్రభుత్వం తెచ్చిన ధరణీ పోర్టల్ అద్భుతంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతుల కోసం చట్టం తీసుకొస్తామని చెప్పడం పట్టాదారుల రైతుల్లో భయాన్ని కలిగిస్తున్నది. కాంగ్రెస్ నాయకులు తీసుకవచ్చే ఈ చట్టంతో పట్టాదారుడికి మధ్య, కౌలు రైతుల మధ్య దూరాన్ని పెంచుతుంది. కౌలు రైతుల ఒప్పంద చట్టంతో అనేక భూ సమస్యలు తలెత్తడమే కాకుండా కోర్టుల వరకు వెళ్లాల్సి వస్తుంది. చట్టం అమలులోకి వస్తే పట్టాదారులు వ్యవసాయం మానేస్తారే కానీ, కౌలు రైతులకు ఒప్పందం చేయడానికి ససేమేరా ఒప్పుకోరు. ఒకవేళ కౌలు ఒప్పందాలు చేసిన తర్వాత భూమిపై హక్కులు కొల్పోతామనే భయం పట్టాదారుల్లో ఉన్నది. గ్రామంలో మాకు ఉన్న పొలాన్ని తాతల కాలం నుంచి కౌలుకి ఇస్తున్నామే కానీ ఇప్పటి వరకు ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు, వారితో ఎలాంటి సమస్యలు రాలేదు. కాంగ్రెస్ నాయకులు చెప్తున్న కౌలు చట్టంతో పట్టాదారుడి రైతుల భూములకు రక్షణ కరువైతుంది. కౌలు రైతుల చట్టాన్ని పట్టాదారులు ఎవరూ అంగీకరించారు.

**-లక్ష్మీనర్సింహారెడ్డి, పట్టాదారుడు, కడ్తాల్ మండలం**

## కేసీఆర్ సార్ మళ్లీ రావాలి..

తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు 24గంటల కరెంట్ ఇవ్వడంతో రైతులము ఎవరూ ఇబ్బందులు పడడం లేదు. గత ప్రభుత్వాలు రైతులకు వ్యవసాయనికి కరెంటు ఎప్పుడు వస్తుందో, తెలియక రాత్రి, పగలు అనే తేడా లేకుండా పొలం దగ్గరనే ఉండేవారం. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం రైతులు 24గంటలు ఇవ్వడం సంతోషంగా ఉంది. కాంగ్రేసోళ్లు అధికారంలోకి వస్తే రోజుకు 3గంటల విద్యుత్ వ్యవసాయానికి ఇస్తామని అంటున్నారు. ఆ పార్టీ నాయకులు, రేవంత్‌రెడ్డి టీవీల్లో ప్రచారం చేస్తున్నారు. కరెంట్ మూడు గంటలు ఇస్తే రైతులు ఎట్లా వ్యవసాయం చేసుకుంటారు. 10హెచ్‌పీ మోటర్ల వల్ల రైతులము నానా ఇబ్బందులు పడడం జరుగుతుంది. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలే.

**- ఎర్ర నర్సింహా, రైతు, పొలిశెట్టిపల్లి**

## భూములు భద్రంగా ఉన్నాయి..



తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ధరణి ప్రవేశపెట్టి రైతు బంధు ఇవ్వడంతోనే రైతులు ధైర్యంగా ఉన్నాం. గత ప్రభుత్వ హయాంలో రైతుల భూములు పట్వారీలు ఒకరి భూమిని మరొకరిపై పట్టాలు చేసేవారు. ధరణి తేవడం వలన రైతుల భూములు భద్రంగా ఉన్నాయి. వ్యవసాయ భూములపైన అనుమానం ఉంటే మీసేవకు వెళ్లి చూసుకుంటే నిమిషంలో భూమి ఉందా లేదా అన్ని పూర్తి సమాచారం తెలుస్తున్నది. అవసరం కోసం భూములు అమ్మాలన్నా, కొనాలన్నా తాసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తక్షణమే రిజిస్ట్రేషన్ చేసుకోవడం సంతోషంగా ఉంది. అందుకే ధరణి ఉండాలి, మరోసారి కేసీఆర్ ప్రభుత్వమే రావాలి.

**- యాదమ్మ, మహిళ రైతు, గట్టుతుమ్మెన్**

## ధరణి ఉండాల్సిందే..



గౌరెడ్డిపల్లి భూ సమస్యల పరిష్కారం కోసం ధరణి ఉండాలి. ధరణి లేక ముందు వీఆర్‌వోలు, పైరవీలతో రైతులు ఇ బ్బందులు పడేవారు. ధరణి వచ్చిన తర్వాత ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ధరణిని తొలగి స్తే పాత రోజులు మళ్లీ వస్తయి. గ్రామాల్లో భూ ముల కోసం కొట్లాలు, కే సులు మరింత పెరుగుతాయి. ఇప్పుడా పరిస్థితి బాగా తగ్గిపోయింది. ధర ణి ఉంటేనే అందరికీ లాభం జరుగుతుంది.

**- మర్యాద ప్రకాశ్‌రెడ్డి, గౌరెడ్డిపల్లి, తెలకపల్లి**

## భూ కొనుగోలు,అమ్మకాలు సులభతరం..



తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితోనే భూముల కొనుగొళ్లు, అమ్మకాలు సులభతరం అయ్యాయి. తమకు మండలంలోని బొమ్మనపల్లి శివారులో వ్యవసాయ భూములున్నాయని గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో భూముల కొనుగొలు, అమ్మకాలు ఆలస్యంగా అయ్యేవని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజుల తరబడి తిరిగే పరిస్థితి ఉండేది. రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే దళారులను పట్టుకోవాల్సిందే, లేదంటే పని కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారం. ఇప్పుడు ధరణితో ఆ సమస్యలు పూర్తిగా తొలగిపొయాయి. సీఎం కేసీఆర్ ముందు చూపుతో భూముల వివరాల తెలుసుకోవడం కూడా సులభతరంగా మారింది.

**- గండికోట శేఖర్, రైతు, సింగారం**

## వీఆర్‌వోలతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం



గతంలో వీఆర్‌వోలలో అనేక ఇబ్బందులు పడ్డాం. మా తాత పేరు మీద ఉన్న భూమి 18ఎకరాలలో రెండు ఎకరాలు అమ్మితే 3ఎకరాలు పడ్డది. ఒక ఎకరం భూమిని మా పేర చేసుకోవడానికి వీఆర్‌వోలకు, మధ్య దళారులకు డబ్బులు ఇచ్చినా రికార్డులో ఎక్కియలేదు. వీఆర్‌వో వ్యవస్థలో మధ్య దళారుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా ఉండేది. సీఎం కేసీఆర్ సార్ తీసుకువచ్చిన ధరణిని అమలు చేసిన తర్వాత అక్రమాలకు తావు లేకుండా పోయింది. రైతు వేలు పెడితే తప్పా వేరే వాళ్ల పేరు మీద భూమి మారే ఆస్కారమే లేదు. ధరణి పథకం వల్ల సులభంగా వేగంగా పనులు సకాలంలో జరుగుతున్నాయి.

**-సంకి నందకుమార్, రైతు, కోమటికుంట, లింగాల మండలం**

## చిటికెలో మ్యుటేషన్ అయిపోతుంది..



కాంగ్రెస్ ధరణి జోలికొస్తే బొందపెడతాం. మళ్లీ దళారి వ్యవస్థను తీసుకొచ్చి నిరుపేద రైతులను దోచుకునేందుకు కాంగ్రెస్ నాయకులు పన్నాగం పన్నుతున్నారు. కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ ఎంతో బాగుంది. ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా భూముల రిజిస్ట్రేషన్లతోపాటు చిటికెలో మ్యుటేషన్ అయిపోతుంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మొత్తం దళారులు రైతులను మ్యూటేషన్ ,ఇతర భూ సమస్యల కోసం జనిగెల్లా పీల్చుక తినేవాళ్లు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఏండ్ల తరబడి తిరిగిన పనులు, సమస్యలు తీరకపోయేవి. ధరణి ఉంటేనే రైతులకు మంచి జరుగుతుంది.

**- గోరటి రాజు, రైతు, వెల్దండ,**

## పోర్టల్ తీసేస్తే దళారులదే రాజ్యం



ధరణి తీసుకువస్తే మళ్లీ దళారుల రాజ్యం రావాడం ఖాయం. ధరణి పోర్టల్ ఉండడం వలన నేరుగా రైతులకు అందవలిసిన రైతు బంధు డబ్బులు, ఒక వేళ రైతు ఆకస్మాత్తుగా చనిపోతే వచ్చే రూ. 5లక్షల రైతు బీమా డబ్బులు, రైతులకు బ్యాంకులు అప్పుగా ఇచ్చే వ్యవసాయ రుణాలు, మరెన్నో రుణాలు ఇవి నేరుగా మధ్యవర్తుల అవసరం లేకుండా అకౌంట్‌లో జమ అవుతున్నాయి. ఈ ధరణి లేకపోతే రైతుల అకౌంట్‌లో జమ కాకుండా రైతులు తాసీల్దార్ కార్యాలయం చుట్టూ, దళారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. గతంలో రైతులు ఈ ఇబ్బందులు పడుతున్నారానే ఉద్దేశంతోనే రైతులకు ఏ ఇబ్బందులు ఉందకూడదనే సీఎం కేసీఆర్ ధరణిని తీసుకువచ్చాడు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తీసివేస్తా అనడం వెనుక మతలాబు ఎందో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాలి.

**- సైదులుగౌడ్, యువ రైతు, ఆమనగల్లు**